teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 341 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 25 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## ఢిల్లీ రాష్ట్ర హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ చుక్కెదురు

రిమాండ్ ఉత్తర్వులు చట్టవిరుద్ధమని ఆరోపణలు

తక్షణ విచారణ జరపాలని కోర్టుని కోరిన కేజ్రీవాల్

న్యూ ఢిల్లీ, మార్చి 24 (తీన్మార్ న్యూస్): ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఆ రాష్ట్ర హైకోర్టులో చుక్కెదురైంది. అరెస్టు, ఈడీ కస్టడీని సవాలు చేస్తూ ఆయన దాఖలు

మిగతా 2 లో



ఐదు రోజులపాటు విపరీతంగా పెరగనున్న

## ఉష్ణోగ్రతలు

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం

2



కానిస్టేబుల్ శిక్షణలో కఠినంగా

## టీఎస్ఎస్పీ

మార్చి 31న ఆయా బెటాలియన్లలో రిపోర్ట్ చేయాలి

ట్రైనింగ్ లో మొత్తం 15 సెలవులు మాత్రమే

అనుమతి లేకుండా 7 రోజుల కంటే ఎక్కువ సెలవులు పెడితే తొలగింపు

2

## 10ఏండ్ల పాలనలో ఏముంది గర్వకారణం..?

ప్రజా వ్యతిరేకత.. పలు అవినీతి విచారణలు, కేసులు


ఉందామా... పోదామా.. ఆలోచనలో పడ్డ బీఆర్ఎస్ నేతలు

ఇప్పటికే ఇతర పార్టీల్లోకి ముఖ్యనేతలు జంప్

రాష్ట్రంలో ప్రశ్నర్థకంగా మారిన బీఆర్ఎస్ భవిష్యత్వం

తెలంగాణ బ్యూరో, మార్చి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ రాజకీయ పార్టీ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతోంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసి తొలి సీఎంగా బాధ్యత చేపట్టిన కేసీఆర్ తనదైన శైలిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొని పదేళ్ల పాటు సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. మూడోసారి సీఎంగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని భావించారు. కానీ ప్రజలు మాత్రం మార్పు కోరారు. ఇక అధికారం చేపట్టిన కాంగ్రెస్ తనదైన దూకుడు కనపరుస్తూ దూసుకెళ్తుంది. ఇదే క్రమంలో కేంద్రంలో ఉన్న బిజెపి సైతం మరోసారి అధికారం కోసం తహతహలాడుతోంది. ఇలా ఈ రెండు పార్టీల మధ్య బిఆర్ఎస్

మిగతా 2 లో







ఖాజీపూర్‌లో ముదిరాజ్ కులస్తులకు

## సహాయ నిరాకరణ

చినికి చినికి గాలివానలా ముదిరాజ్ కులస్తులకు గ్రామస్తుల మధ్య వివాదం

కట్టుబాట్లు ఉల్లంఘిస్తే రూ.5 వేల ఫైన్

ముదిరాజ్ లకు సహాయం చేయద్దంటూ గ్రామ పెద్దలు హుకుం జారీ

జిల్లా కలెక్టర్‌కు మొర పెట్టుకున్న ముదిరాజ్ లు

ఖాజీపూర్ ముదిరాజ్ లకు మెపా అండ ఉంటుంది : పులి దేవేందర్

సిద్దిపేట,మార్చి 24 (తీన్మార్ న్యూస్): సిద్దిపేట జిల్లా ఖాజీపూర్ ముదిరాజ్ లకు, ముదిరాజ్ కులస్తులకు సహాయ నిరాకరణ సంబంధిత విషయంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) అండ ఉంటుందని, రాష్ట్ర కమిటీ సభ్యుల తీర్మానం తీయడం

మిగతా 2 లో

## రెండు రోజులపాటు మద్యం షాప్స్ బంద్

ఆదేశాలు జారీచేసిన నగర సీపీ అవినాష్ మొహంతి

సైబరాబాద్, మార్చి 24 (తీన్మార్ న్యూస్): మద్యం ప్రియులకు బిగ్ అలర్ట్ చేశారు నగర పోలీసులు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయనున్నారు. ఎందుకంటే సోమవారం

మిగతా 2 లో






## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

పార్టీ గేట్లు కాదు.. ప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులకు నీళ్లు ఇవ్వాలి

అరచేతిలో స్వర్గం చూపెట్టి.. మొండి చేయి చూపిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి హరీష్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పంటలకు నీరందక ఒక్క దేవరుప్పులలోనే వందలాది బోర్లు వేసి రైతులు అప్పులపాలయ్యారన్నారు. ఎన్నికల్లో రైతులకు కిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. అప్పుడు అరచేతిలో స్వర్గం చూపెట్టి ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నారని విమర్శించారు.

జనగామ, మార్చి 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటింది. వందరోజులైనా హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేసింది లేదన్నారు హరీష్ రావు. రైతుబంధు రూ. 15వేలు

మిగతా 2 లో

## రోజు రోజుకు అప్డేడ్ అవుతున్న సైబర్ మోసగాళ్లు

స్లీపర్ సెల్స్ నుంచి ప్రాణహాని అంటూ బెదిరింపులు

ఐఐటీ పీహెచ్డీ స్కాలర్కు నకిలీ పోలీసులు రూ.30 లక్షల కుచ్చుటోపీ

ప్రజలకు హెచ్చరించిన టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



హైదరాబాద్, మార్చి 24 (తీన్మార్ న్యూస్): రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు.. రోజు రోజుకు అప్డేడ్ అవుతున్న మోసగాళ్లు. కొత్తకోణంలో మోసాలు.. ఈ సంఘటనే ఓ నిదర్శనం. స్లీపర్ సెల్స్ నుంచి ప్రాణహాని అంటూ బెదిరింపులు, ఐఐటీ పీహెచ్డీ స్కాలర్కు ఏకంగా రూ.30 లక్షల కుచ్చుటోపీ పెట్టారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ ఐపీఎస్, టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. హాలో.. మేం క్రైం బ్రాంచీ నుంచి మాట్లాడుతున్నాం. మీ పేరుతో %ఖీవఒజుఇ% లో ఒక పార్శిల్ బుక్ అయింది. అందులో నకిలీ పాస్పోర్టులు, డ్రగ్స్ ఉన్నాయి. అంతేకాదు, మీకు ఉగ్రవాద మాస్టర్ మైండ్ అయిన మహ్మద్తో పలు బ్యాంకుల్లో జాయింట్ అకౌంట్స్ ఉన్నాయి. మీరు తీవ్రమైన కేసులో ఇరుక్కున్నారు. అంటూ నకిలీ పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఫోన్ కాల్స్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పార్శిళ్లలో డ్రగ్స్, తీవ్రవాదులతో బ్యాంక్ లావాదేవీలు చేశారంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ కోట్లలో కుచ్చుటోపీ పెడుతున్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా నిజమైన పోలీసుల్లాగానే తమ ఐడీ కార్డులను, ఎఫ్ఐఆర్ కాపీలను పంపించి భారీ మోసాలకు

మిగతా 2 లో



## యూట్యూబ్ చానెళ్లపై కేటీఆర్ ప్రెసిడెంట్ ట్విట్టర్ ట్వీట్

ప్రజలను తప్పుదోవ పట్టించేలా తంబ్ నెయిల్స్ పెడుతూ శుద్ధ అబద్దాలు

శిక్షకు సిద్ధంగా ఉండాలని ఎక్స్ ద్వారా హెచ్చరించిన కేటీఆర్

.. వివరాలు 2లో

## తెలంగాణలో కాంగ్రెస్ 17 ఎంపీ సీట్లు గెలవదు



రాహుల్ గాంధీ జన్మలో ప్రధాని కాలేరూ..

రేవంత్ వాఖ్యలపై కేంద్రమంత్రి, టీ-బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఎద్దేవా

.. వివరాలు 2లో

# ఖాజీపూర్‌లో ముదిరాజ్ కులస్తులకు సహాయ నిరాకరణ

మొదటి పేజీ తరువాయి

జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ తెలిపారు. పూర్తి సమాచారం పరిశీలిస్తే.. సిద్దిపేట జిల్లా ఖాజీపుర గ్రామం, అక్బర్ పేట భూంపల్లి మండలానికి చెందిన ముదిరాజ్ కులస్తులకు, గ్రామస్తులకు మధ్య ఏర్పడిన వివాదం చినికి చినికి గాలివానలా మారి ఏకంగా వారికి గ్రామంలో సహాయ నిరాకరణ చేయాలని ప్రకటించే వరకు వెళ్లిన విషయాన్ని ఇటీవల ఆ గ్రామ ముదిరాజ్ లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని బాధితులకు న్యాయం జరిగే వరకు "మెపా" ముదిరాజ్ ల పక్షాన్నే పోరాటం చేస్తుందని మెపా తెలంగాణ ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సంజీవన్ కుమార్, అధ్యక్షులు- %ణతీ%.బి.జగన్ మోహన్ ముదిరాజ్ లు తెలుపుతూ వారికి భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో ముదిరాజ్ కులస్తులకు హోటళ్లలో టీ, కిరాణం షాపుల్లో నిత్యావసర వస్తువులు ఇవ్వొద్దని, గౌడ్స్‌కల్లు పోయొద్దని, నాయి బ్రాహ్మణులు కటింగ్, గడ్డం చేయొద్దని, రజకులు బట్టలు ఉతకొద్దని, ఎవరైన మరణిస్తే చావు డప్పు కొట్టొద్దని, కిరాయి ఇండ్లల్లో ఉంటున్న వ్యక్తులను ఖాళీ చేయించాలని గ్రామ పెద్దలు హుకుం జారీ చేయడం విడ్డూరం అని ఈ అధునాతన కంప్యూటర్ యుగంలో ఇలా చేయడం సబబు కాదని దీన్ని MEPA తెలంగాణ తీవ్రంగా పరిగణించి ఖండిస్తున్నాం అని రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఖాజీపూర్ గ్రామానికి చెందిన 20 ముదిరాజ్ కుటుంబాలు 1994లో మత్స్య పారిశ్రామిక సొసైటీగా ఏర్పాటు చేసుకుని జిల్లా మత్స్య సహకార సంఘంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అప్పటి నుంచి గ్రామంలోని చెరువులు, కుంటల్లో చేపలు పెంచి, అమ్ముకుంటూ బతుకుతున్నారు. 5 నెలల క్రితం గ్రామ మత్స్య సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా మత్స్య సహకార సంఘానికి వినతి పత్రం ఇచ్చారు. సంబంధిత అధికారి ఈ నెల 21న ఎన్నికలు నిర్వహిస్తామని నోటీసులు అందజేశారు. ఆ రోజున గ్రామానికి వస్తామని చెప్పిన అధికారి ఎంతకీ రాకపోవడంతో సొసైటీ సభ్యులు ఫోన్‌చేయగా మీ గ్రామంలో కొంతమంది ఫోన్‌చేసి ఎన్నికలు నిర్వహించొద్దని బెదిరించారు. అందుకే రాలేదు అని సమాధానం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కొంతమంది పొలిటికల్‌లీడర్లు అదే రోజు రాత్రి ముదిరాజ్ కులస్తులకు ఎవ్వరూ సాయం చేయొద్ద ని ఆర్డరిచ్చారు. గ్రామ కట్టుబాట్ల ను ఉల్లంఘించిన వారికి రూ.5 వేల జరిమానా విధిస్తామని, సదరు వ్యక్తులకు ఎవరైనా సహకరించినట్లు సమాచారం ఇస్తే రూ. 2 వేల బహుమానం ఇస్తామని ప్రకటించారు. దీంతో బాధితులు తమకు న్యాయం చేయాలని శుక్రవారం నాడు కలెక్టర్ నీ కలిసి వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మెపా డిమాండ్ చేస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ అన్నారు ఈ ఘటన పైన మెపా తెలంగాణ తరుపున పోరాటంతో పాటు కార్యాచరణ కూడా సిద్ధం చేయడం జరుగుతుందనీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి. జగన్ మోహన్ ముదిరాజ్ లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్

### సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం



తెలంగాణ బ్యూరో, మార్చి 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని సాగునీళ్లు లేక లక్షలాది ఎకరాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు మాత్రం రైతులను, వాళ్ల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం పిల్లర్ల పేరుతో ప్రభుత్వం రాజకీయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి 100 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసుకునే అవకాశం ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆరోపించారు. ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీటి రంగంపై పరిజ్ఞానం లేదన్నారు. మరో మంత్రి కోమటిరెడ్డి ఏమి తెలియనట్టు నడిస్తున్నాడని ఫైర్ అయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆధారాలు ఉన్నాయని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఆయన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకుని కిషన్ రెడ్డిని ఈడీ విచారించాలని డిమాండ్ చేశారు.

## రెండు రోజులపాటు మద్యం షాప్స్ బంద్

మొదటి పేజీ తరువాయి

2024, మార్చి25న హోలీ సందర్భంగా నగర వ్యాప్తంగా పోలీసులు పలు ఆంక్షలు విధించారు. నగరంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా మద్యం షాపులు బంద్ చేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి మార్చి 26 మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయలని ఆదేశించారు. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పండుగ సందర్భంగా షాపులు మూసివేయాలని వైన్స్‌నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మందు తాగి బహిరంగ ప్రదేశాల్లో గొడవలను సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోలీ వేడుకల్లో పాల్గొనే వారు ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని సిటీలో తిరిగే వాహనదారులపై రంగులు చల్లరాదన్నారు. వాహనాలపై పబ్లిక్ రోడ్స్ లో గుంపులుగా తిరుగుతూ న్యూసెన్స్ చేయొద్దని సూచించారు.

## ఐదు రోజులపాటు విపరీతంగా పెరగనున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, మార్చి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్. గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చల్లటి వాతావరణమున్న సంగతి తెలిసిందే. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కూడా పడ్డాయి. మరికొన్ని ప్రాంతాలలో వడగండ్ల వానలు కూడా పడ్డాయి. దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. అయితే ఇలాంటి నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి ఐదు రోజులపాటు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగే ఛాన్స్ ఉన్నట్లు స్పష్టం చేసింది వాతావరణ శాఖ. సాధారణం కంటే రెండు నుంచి ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే ఛాన్స్ ఉన్నట్లు స్పష్టం చేసింది.

## కానిస్టేబుల్ శిక్షణలో కఠినంగా వ్యవహరించనున్న టీఎస్ఎస్పీ

తెలంగాణ బ్యూరో, మార్చి 24 (తీన్మార్ న్యూస్): టీఎస్ఎస్పీ విభాగానికి చెందిన 5,010 మందికి కానిస్టేబుల్ అభ్యర్థులకు మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారంలో శిక్షణను ప్రారంభిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో తాజాగా 5,010 కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణపై అప్డేట్ ఇచ్చింది. ఏప్రిల్ 1 నుంచి కానిస్టేబుల్ అభ్యర్థులకు %యూ్రా% శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపింది.కాబట్టి సెలెక్ట్ అయిన వారు మార్చి 31న ఉదయం 9 గంటల్లోపు ఆయా బెటాలియన్లలో రిపోర్ట్ చేయాలని %యూ్రా=దీ% సూచించింది. ఏప్రిల్ 10వ తేదీలోపు ఇండక్షన్ శిక్షణ ఉంటుందని పేర్కొంది. ఈ శిక్షణలో అభ్యర్థులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ట్రైనింగ్ లో మొత్తం 15 సెలవులు ఉంటాయని అనుమతి లేకుండా 7 రోజుల కంటే ఎక్కువ సెలవులు పెడితే శిక్షణ నుంచి తొలగిస్తామని తెలిపింది.

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

మొదటి పేజీ తరువాయి

ఇస్తామన్నారు. రూ. 10 వేలు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పంటలకు నీళ్లు లేక రైతులు కొత్తగా బోర్లు వేసి అప్పుల పాలవుతున్నారని అన్నారు హరీష్ రావు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని చెప్పి మోసం చేసిందని చెప్పారు. రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని హరీష్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారు. రెండు పంటలకు నీళ్లందాయి పంటలు బాగా పండాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందోత తెలియడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ అడుగడుగునా రైతులను మోసం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. అయినా రైతులను ఓదార్చే ఓపిక, తీరిక ముఖ్యమంత్రి లేదని విమర్శించారు హరీష్ రావు. రైతులు పిట్టల్లా రాలిపోతుంటే ముఖ్యమంత్రిగానీ, ఒక్క మంత్రి గానీ పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రికి ప్రతి పక్ష నాయకుల ఇళ్ల కు వెళ్లడానికి ఎమ్మెల్యేలను గుంజుకునేందుకు టైం ఉండి గానీ రైతులను పరామర్శించే టైం లేదా అని ప్రశ్నించారు. మీరు తెరవాల్సింది రాజకీయ పార్టీ గేట్లు కాదు, ప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులకు నీళ్లు ఇవ్వాలన్నారు హరీష్ రావు. నష్ట పోయిన రైతుకు ఎకరానికి రూ. 25 వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## యూట్యూబ్ చానెళ్లపై కేటీఆర్ ప్రెసిడెంట్ ట్విట్టర్ ట్వీట్

హైదరాబాద్, మార్చి 24 (తీన్మార్ న్యూస్): ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీపై, నేతలపై అసత్యప్రచారాలు ప్రసారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే యూట్యూబ్ చానెళ్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఏలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా తంబ్ నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ద అబద్దాలను చూపిస్తున్నాయని మండిపడ్డారు. అలాగే గుడ్డి వ్యతిరేకత వలనో లేదా అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్ లను ప్రచారం చేస్తున్నాయని, ఇది వ్యక్తిగతంగా నాతోపాటు, మా పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నామని అన్నారు. ఇది కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో మాపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన కూడా న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇక ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని అన్నారు. అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన తంబునెల్స్ తో వార్తల పేరిట ప్రాపగండకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని, దీంతోపాటు ఆయా యూట్యూబ్ ఛానళ్లను నిషేధించాలని యూట్యూబ్ కి అధికారికంగా ఫిర్యాదు కూడా చేస్తామని తెలియజేశారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానళ్లు చట్ట ప్రకారం తగిన శిక్షకు సిద్దంగా ఉండాలని ఎక్స్ ద్వారా హెచ్చరించారు.

## 10ఏండ్ల పాలనలో ఏముంది గర్వకారణం..?

మొదటి పేజీ తరువాయి

విలవిలాడుతుంది. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ లో ఉన్న నేతలంతా కాంగ్రెస్, బిజెపి పార్టీలోకి చేరుతున్నారు. ఒకప్పుడు కేసీఆర్ వెంట నడిచి కీలక పదవులు అనుభవించిన వారు సైతం బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పడంతో కేసీఆర్ ఆలోచనలో పడ్డారు. ఇదే క్రమంలో కేసీఆర్ పాలనలో అక్రమాలపై విచారణలు, మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అరెస్ట్‌తో పార్టీ మరింత పార్టీ విలవిలాడుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ వ్యవహరించిన తీరు చూసిన తెలంగాణ ప్రజలు ప్రస్తుత పరిస్థితులు చూసి అయ్యో పాపం అనే పరిస్థితులు కనిపించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ భజన చేసిన నాయకులు ప్రస్తుతం ఆ పార్టీని వీడి బీజేపీ, కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు. ఐదేళ్లపాటు బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం వచ్చే అవకాశం లేదు. ఐదేళ్ల తర్వాత రాజకీయం ఎలా ఉంటుందోనని నాయకులంతా సేఫ్ జోన్ కోసం అధికారంలో ఉన్న పార్టీల్లో చేరిపోతున్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ కి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కరవయ్యారు. గతంలో బీఆర్ఎస్ టికెట్ కోసం పోటీపడే పరిస్థితి నుంచి ప్లీజ్ ఎన్నికల్లో పోటీ చేయండనే స్థాయికి చేరుకుంది. కొంతమంది సిట్టింగ్ ఎంపీలకు మళ్లీ పార్టీ టికెట్ ఇస్తుందని తెలిసినా ఇక్కడ ఉంటే గెలవలేమనే అంచనాతో ఎన్నికలకు ముందే బీజేపీ, కాంగ్రెస్‌లో చేరి టికెట్లు తెచ్చుకున్నారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, నాగర్ కర్నూల్ ఎంపీ రాములు, ఆదిలాబాద్ మాజీ ఎంపీ నగేష్ బీజేపీలోకి వెళ్లి టికెట్స్ దక్కించుకోగా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి ఎంపీ టికెట్లు కన్ఫర్మ్ చేసుకున్నారు.

ఇక ప్రస్తుతం బిఆర్ఎస్ లో ఉన్న కొద్దీ మంది కూడా పార్టీ లో కొనసాగాలా.. లేక పార్టీని వీడిపోవాలా.. అనే ఆలోచన చేస్తున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లోకి వచ్చిన నేతల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కాంగ్రెస్ లోనే ఉంటె ఏదొక పదవి దక్కేది. అనవసరంగా కేసీఆర్ ను నమ్ముకొని వచ్చామని సన్నిహితుల వద్ద చెప్పుకొని బాధపడుతున్నారట.

## ఢిల్లీ రాష్ట్ర హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి

చేసిన పిటిషన్ పై అత్యవసర విచారణకు స్వీకరించలేదు. వచ్చే బుధవారం ఈ పిటిషన్ పై విచారణ జరుపుతామని కేజ్రీవాల్ తరుపు న్యాయవాదికి స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో తన అరెస్టు, ఈడీ రిమాండ్ ను సవాలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును, 2024 మార్చి 22న ట్రయల్ కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను కేజ్రీవాల్ హైకోర్టులో సవాల్ చేశారు. తన అరెస్టు, రిమాండ్ ఉత్తర్వులు చట్టవిరుద్ధమని అందులో పేర్కొన్నారు. తక్షణమే తనను కస్టడీ నుంచి విడుదల చేయాలని కోరారు. ఈ పిటిషన్ పై ఆదివారంలోగా తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి తక్షణ విచారణ జరపాలని కోరారు. అయితే అత్యవసర లిస్టింగ్ ను తోసిపుచ్చిన హైకోర్టు.. ఈ కేసును బుధవారం పునఃప్రారంభిస్తామని తెలిపింది. దీంతో హోలీ సెలవుల అనంతరమే కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ జరగనుంది. కాగా.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ గురువారం రాత్రి అరెస్ట్ చేసింది. అంతకు రెండు గంటల ముందు ఆయన ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించింది. తరువాత అరెస్ట్ వారెంట్ జారీ చేసి అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చింది. అయితే ఈడీ బలవంతపు చర్యల నుంచి ఆప్ జాతీయ కన్వీనర్ కు రక్షణ కల్పించడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించిన కొన్ని గంటల్లోనే సీఎం అరెస్ట్ అయ్యారు. ఈ అరెస్టును దేశంలోని విపక్ష పార్టీలు ఖండించాయి.

## పులిహోరలో ఎలుకలు పడడానికి అవకాశం ఉందా : ఈవో భాస్కరరావు

### యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్రసాద విభాగంలో ఈవో తనిఖీలు

### పులిహోరలో అజాగ్రత్తలు వద్దంటూ అధికారులను ఆదేశించిన ఈఓ






యాదాద్రి భువనగిరి, మార్చి 24 (తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని పులిహోర, లడ్డూ విభాగంలో ఆదివారం మార్చి 24న ఆలయ ఈవో భాస్కరరావు తనిఖీలు చేపట్టారు. పులిహోర తయారు చేసే విధానాన్ని, లడ్డు సప్లై చేసే వాటి గురించి ఆలయ ఈవో అడిగి తెలుసుకున్నారు. గతంలో భక్తులకు ఇచ్చే పులిహోరలో ఎలుక వచ్చిందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రసాదాలు, పులిహోర తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రసాదాల తయారీ ఎలా ఉంది, పులిహోరలో ఎలుకలు పడడానికి అవకాశం ఉందా.. అనే వివరాలను తెలుసుకున్నారు. నాణ్యత లోపాలు ఉంటే సహించేదే లేదని హెచ్చరికలు జారీ చేశారు.



## రోజు రోజుకు అప్డేడ్ అవుతున్న సైబర్ మోసగాళ్లు




మొదటి పేజీ తరువాయి

పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మాజీ ఐపీఎస్ సజ్జనార్ వెల్లడిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి కాల్స్ వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పీహెచ్డీ స్కాలర్కి ఫోన్ కాల్.. రూ.31 లక్షలు దోపిడీ తాజాగా ఐఐటీ హైదరాబాద్ పీహెచ్డీ స్కాలర్కి ఫోన్ కాల్ చేసి అక్షరాల రూ.31 లక్షలు నిలువు దోపిడీ చేశారు. తను ఉగ్రవాదులతో కలిసి జాయింట్ అకౌంట్ తీశారని, అందులో అనుమానస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని చెప్పారు. తన లాప్ టాప్పు, ఫోన్ను ఉగ్రవాదులు హ్యాక్ చేశారని భయపెట్టారు. ఉగ్రవాద స్లీపర్ సెల్స్ తో తన కుటుంబానికి ప్రాణహానీ ఉందని, హౌజ్ అరెస్ట్ చేస్తున్నామంటూ చెప్పి 6 రోజుల పాటు ఇంట్లోంచి బయటకు రాకుండా చేశారు. ఈ కేసులతో తనకేం సంబంధం లేదని చెప్పిన వినకుండా భయభ్రాంతులకు గురిచేశారు.జాయింట్ అకౌంట్లో అనుమానస్పద లావాదేవీలున్నాయని, వాటిని పరిశీలించాలని మాయమాటలు చెప్పారు. తన కుటుంబ సభ్యులు పొదుపు చేసుకున్న రూ.31 లక్షలను తమ బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. లావాదేవీలు సక్రమంగా ఉంటే ఆ నగదును తిరిగి ఇచ్చేస్తామని నమ్మించారు. తర్వాత వారు స్పందించలేదు. చివరికి మోసపోయానని గుర్తించిన ఆ ఐఐటీ పీహెచ్డీ స్కాలర్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తనను వ్యక్తిగతంగా కలిసి మోసపోయానని వాపోయారు. ఇలాంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన ఉన్నత విద్యావంతులే. మోసాలకు గురవుతున్నారని సజ్జనార్ తెలిపారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించవద్దు అని సూచించారు. ముఖ్యంగా అలాంటి వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు అని జాగ్రత్తలు చెప్పారు. డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దు అన్నారు. మీరు ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సజ్జనార్ సూచించారు.

## తెలంగాణలో కాంగ్రెస్ 17 ఎంపీ సీట్లు గెలవదు

తెలంగాణ బ్యూరో, మార్చి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ 17 ఎంపీ సీట్లు గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ 17 ఎంపీ సీట్లు గెలవదు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాని కాలేరని కేంద్రమంత్రి, టీ-బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం బీజేపీ పదాధికారుల సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు. ఏప్రిల్ 6న ప్రతి పోలింగ్ బూత్‌లో బీజేపీ టిఫిన్ బైటక్ నిర్వహించాలని కిషన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేతలు, కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లాలని.. తెలంగాణలో కచ్చితంగా బీజేపీ మెజార్టీ సీట్లు గెలుస్తోందని అన్నారు. 12 ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాని కాలేరు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని సెటైర్ వేశారు. తెలంగాణలో రాజకీయ వాతావరణం బీజేపీకే అనుకూలంగా ఉందని పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిన, డబ్బులు ఖర్చు పెట్టిన డబుల్ డిజిట్ సీట్లు బీజేపీకే వస్తాయని జోస్యం చెప్పారు. బీజేపీ బూత్ ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్‌ను ఓటర్‌ను కలవాలి.. ఏ పోలింగ్ బూత్‌కు ఆ పోలింగ్ బూత్ వారీగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు.